Happy 75th Independence Day


# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 27 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మండల పరిధిలోని వెల్మ కన్నె గ్రామానికి చెందిన చాకలి సందీప్ మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54000 శనివారం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్త అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రజక అశోక్ సోషల్ మీడియా కన్వీనర్ రవి సాగర్ సురేష్ సాయిలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## మృత్యువు ఒడిలోకి.. మరో ముగ్గురు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రహదారులపై నిత్యం వేల సంఖ్యలో వాహన చోదకులు నిరంతరం ప్రయాణం సాగిస్తుంటారు. అప్రమత్తంగా కొందరు, అజాగ్రత్తగా మరి కొందరు వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. దీంతో ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత రోడ్డు రవాణా శాఖ, మరియు పోలీస్ శాఖ పలు విధాలుగా హెచ్చరిక బోర్డులు, రహదారులపై రేడియం లైట్లు, రోడ్డు మధ్యలో హెచ్చరిక ప్లాస్టిక్ పోల్స్ నిర్మిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రయత్నాలు చేసిన ఏమాత్రం తగ్గడం లేదు. కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ సమీపంలో గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృత్యు ఒడిలోకి చేరుకున్న విషాద ఘటనను మరవకముందే మరో ముగ్గురు మృత్యువు ఒడిలోకి చేరుకున్నారు.

మిగతా 2లో





అన్నదాతల ఆశలకు కష్టాలు తోడయ్యాయి. యాసంగి ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. రవాణా, కాంటాల జాప్యంతో కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భగ్గుమంటున్న ఎండల్లో సౌకర్యాలు లేక చెట్ల నీడలో ఉంటూ ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు.

## నత్తనడకన ధాన్యం

## కొనుఘోల్లు

కరీంనగర్, (క్రైమ్ మిర్రర్): అన్నదాతల ఆశలకు కష్టాలు తోడయ్యాయి. యాసంగి ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. రవాణా, కాంటాల జాప్యంతో కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భగ్గుమంటున్న ఎండల్లో సౌకర్యాలు లేక చెట్ల నీడలో ఉంటూ ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఆవేదనకు గురైన రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం నామమాత్రంగా స్పందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలుపై 'ఆంధ్రజ్యోతి' బృందం క్షేత్రస్థాయిలో కేంద్రాలను విజిట్ చేసి రైతుల ఆవేదనను తెలుసుకుంది. యాసంగిలో రైతులు వరి సాగు వైపు మొగ్గు చూపారు. ఇంట్లో సిరులు కురిపిస్తుందని ఆశపడ్డ రైతులకు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు పోసుకొని ఎదురుచూస్తున్నారు. కేంద్రాల వద్దకు లారీలు రాకపోవడం, రైస్‌మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వకపోవడంతో ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టెక్స్‌టైల్ వీవింగ్ పార్కులో నిర్మించిన షెడ్లను ఉపయోగించుకుంటున్నారు. అయినా జిల్లాలో కొనుగోళ్లలో వేగం మాత్రం పెరగడం లేదు. జిల్లాలో 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐకేపీ ద్వారా 192 కేంద్రాలు, సింగిల్ విండోల ద్వారా 46 కేంద్రాలు, డీసీఎంఎస్ ఒకటి, మెప్మా 7 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 244 కేంద్రాలు ప్రారంభించారు. ఇందులో 234 కేంద్రాల్లో మాత్రమే కొనుగోళ్లు

మిగతా 2లో

## ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించిన మంత్రి సీతక్క

నాగర్ కర్నూల్, (క్రైమ్ మిర్రర్): కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం మంత్రి సీతక్క వంశీకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పూర్తిగా తగ్గేవరకు డాక్టర్ల సలహాలు,సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

**షాద్ నగర్ :** నేను సైతం నేను సైతం కేసీఆర్ గులాబీ సైన్యంలో సైనికుడిగా ఒక్కొక్క అడుగులో అడుగులు వేస్తూ కేసీఆర్ పిలుపును అందుకొని తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో పోరాటాలు, ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తూ అంచలంచెలుగా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ప్రయాణించి కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఓచుడో అనే నినాదంతోటి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం, కేసీఆర్ నాయకత్వంలో ఈ తెలంగాణరాష్ట్రంలో ప్రజలకు ధైర్యాన్ని నింపి వారి కష్టాలను వారి కన్నీళ్లను తుడిచిన మహా నాయకుడు కేసీఆర్ గారు, దేశంలో ఎక్కడ లేని విధంగా కరువుతో తాండవిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని రైతులకు నీళ్ల లేక వ్యవసాయం ఎండిపోయి ఏడు గంటలు కరెంటు రాక రాత్రుల్లో బోర్ల బావుల దగ్గర పండుకొని పాముకాట్లకు చనిపోయిన ఎందరో రైతులకు వారి ఆత్మఘోష విన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంబడే రైతులకు 24 గంటల ఉచిత కరెంటును కృష్ణా గోదావరిలా నీళ్లను సముద్రపు పాలు కానీయకుండా కాళేశ్వరం తో పాలమూరు ఎత్తిపోతల పథకాలతో లక్షలాది ఎకరాల బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చిన కేసీఆర్ గారి పాలన త్రాగడానికి గుక్కెడు నీళ్లు లేక ఐదు ఆరు కిలోమీటర్లకు దూరంలో బావుల నుండి బిందె మీద బిందె నీళ్లను ఎత్తుకొని తీసుకువచ్చే గిరిజన లంబాడి మహిళల గోసలను చూసిన కేసీఆర్ గారు మిషన్ భగీరథ పేరు మీద వారి ఇంటి ఆకిట్లోకి నల్లాలను తీసుకువచ్చిన మహా నాయకుడు కేసీఆర్ వ్యవసాయానికి గిట్టుబాటు ధర లేక వ్యవసాయం చేసుకోవడానికి రైతుల బ్యాంకులు అప్పులు ఇవ్వక సావుకారుల దగ్గర పది రూపాయల మిత్తితో అప్పు తీసుకుని రైతు అప్పు తీర్చలేక గోసపడుతుంటే వారి కోసం అర్థం చేసుకున్నా రైతు బాంధవుడు కేసీఆర్ గారు ఎకరానికి పదివేల రూపాయలతో ప్రతి సంవత్సరము రైతు బంధువులు ఇచ్చి వారికి ఆత్మబంధువు అయినాడు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా పెత్తనం తెలంగాణ ప్రజల పైన పడి వారిని దోచుకు తింటే నీళు నిధులు నియామకాలు లేక పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల లంబాడీలు మా తండాలో మా రాజ్యం కావాలి మేమెంత మంది ఓ మాకంత వాట కావాలి మా గ్రామపంచాయతీలను గ్రామాల నుండి వేరు చేయాలని చెప్పి పోరాటం చేస్తే మా తండాలో మా రాజ్యం గిరిజన తండాలను గ్రామపంచాయతీలు గుర్తించిన మహా నాయకుడు కేసీఆర్ గారు అమ్మాయి పుడితే కట్నం ఇవ్వాల్సి ఉంటుంది అందుకోసమే అమ్మాయి పుడితే చంపేయాలని అమ్మేయాలను అనే స్థాయి లంబాడీలకు భరోసానిస్తూ అమ్మాయిలను చంపకూడదు నేను ఉన్నాను ఒక మేనమామగా వారి పెళ్లికి నేను పెళ్లిళ్లు చేస్తాను అని భరోసా కల్పిస్తూ కళ్యాణ లక్ష్మితో ముందుకు వచ్చి వేలాదిమంది గిరిజన అమ్మాయిలను పెళ్లి చేసిన ఒక మేనమామగా కేసీఆర్ కురుస్తున్నారు.



# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. జిల్లాలో 1.78 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో 2.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డురకం, 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకం వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో పౌర సరఫరాల శాఖ 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా వేసింది. ఏప్రిల్ మాసంలో 75 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉండగా 31 వేల 454 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఐకేపీ ద్వారా 25,230 మెట్రిక్ టన్నులు, సింగిల్‌విండోల ద్వారా 5,372మెట్రిక్ టన్నులు, డీసీఎంఎస్ ద్వారా 312 మెట్రిక్ టన్నులు, మెప్మా ద్వారా 539 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 23,344 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్రాల నుంచి తరలించారు. 4,282 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 31,454 మెట్రిక్ టన్నుల ధాన్యంలో 212 మంది రైతులకు సంబంధించి 1,165 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఆన్‌లైన్ చేశారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 40 మెట్రిక్ టన్నుల ధాన్యం డబ్బులు రూ.9 లక్షల వరకు మాత్రమే జమ చేశారు. నత్తనడకన సాగుతున్న కొనుగోళ్లకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

**రోడ్డెక్కుతున్న రైతులు...**

కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, ధాన్యం రవాణాకు లారీలు రాకపోవడం, కాంటా పెట్టకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న రైతులు ప్రతి రోజు ఏదో ఒక కేంద్రం వద్ద ఆందోళనలు చేస్తున్నారు. వీర్నపల్లి మండల రైతులు జిల్లా కలెక్టరేట్‌కు తరలివచ్చి ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. కోనరావుపేట మండలం అజ్మీరా తండా మహిళా రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. గంభీరావుపేట, చందుర్తి, ఇల్లంతకుంట ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో రైతులు ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. మరోవైపు వడగళ్లకు వరిపంటతో పాటు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు రైతులు ?ధాన్యాన్ని దళారులకు నష్టానికి విక్రయించుకుంటున్నారు. తేమ ఉన్న ధాన్యం క్వింటాలుకు రూ.1850, తేమ లేని ధాన్యం రూ.2050 నుంచి రూ.2100 వరకు అమ్ముకుంటున్నారు.

## ఉగ్రవాద టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలి

**-సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్**

**అందోల్, (క్రైమ్ మిర్రర్):** జమ్మూ కాశ్మీర్ పహెల్గాంలో ఉగ్రవాదులు దౌర్జన్యంగా కాల్పులు జరిపి, పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారని ఆ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా జోగిపేటలో సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే కాశ్మీర్ లో భయం సృష్టించి ప్రజల పర్యాటకుల మనోభావాలు దెబ్బతీశారని, తక్షణమే ఉగ్రవాదులను అంతమొందించాలని కాశ్మీర్ ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని, భద్రత బలగాల పర్యవేక్షణ పెంచి దేశంలో ప్రజాస్వామ్యం కాపాడాలని, విభిన్న



జాతులు విభిన్న మతాలు విభిన్న కులాలు ఉండే భారత దేశంలో ఉగ్రవాదులు చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉగ్రవాదుల దాడిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నదని, భారతదేశంలో ఉగ్రవాదానికి చోటు లేకుండా కఠినమైన నిబంధన అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివకుమార్, మల్లేశం, హరి, పెంటయ్య, శ్రావణ్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువు ఒడిలోకి.. మరో ముగ్గురు





(మొదటి పేజీ తరువాయి)

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన శనివారం జల హనుమాన్ వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గోపి తన భార్య పిల్లలతో నర్సాపూర్ వెళ్తుండగా, నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వాహనంపై ఉన్న గోపి, తన వదిన కూతురి పైనుండి లారి దూసుకెళ్లగా తన కుమారుడు లోకేష్కికి తలకు రోడ్డు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వాహనంపై ఉన్న ఇద్దరికీ గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా మమత వైద్య దంత నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే

- హాజరైన మాజీ మంత్రి పువ్వాడ




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** మమత వైద్య దంత నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే ఈరోజు మమత క్యాంపస్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ పీవీ నందకుమార్ రెడ్డి పువ్వాడ నాగేశ్వరరావు హాజరయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మమత వైద్య సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సులర్ పీవీ నంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి ఎంతో మంది వైద్య విద్యార్థులను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్, జయశ్రీ కుమారుడు నరేన్ రాజ్ ఈరోజు గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్న.

# పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- జడల యశీల్ గౌడ్
- బి ఆర్ ఎస్ నాయకులు, జె వై జె ఫౌండేషన్ అధినేత

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** కాశ్మీర్ లోని పహాల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు, జె వై జె ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. జమ్మూ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్ష వడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.



# దౌల్తాబాద్ మెడికల్ షాపుల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్ దాడులు

- ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే కఠిన చర్యలు
- నిబంధనలు పాటించని వారికి నోటీసులు
- ఫార్మాసిస్ట్ లేకుండానే మెడికల్ షాపుల నిర్వాహణ
- నిబంధనలు పాటించని మెడికల్ షాపులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 24:** శనివారం నాడు హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో మెడికల్ (డ్రగ్స్) ఇన్స్పెక్టర్ లు దాడులు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మరియు బొల్లారం డ్రగ్ ఇన్స్పెక్టర్ తో కలిసి మెడికల్ షాపుల్లో దాడులు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మెడికల్ షాపుల్లో కొన్ని వైలేషన్స్ ఉన్నాయని వారికి అట్టి విషయంలో నోటీసులు ఇస్తామని చెప్పారు. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం విలేకరులు పలు ప్రశ్నలు సంధించారు. దౌల్తాబాద్ లో ఎంబీబీఎస్ డాక్టర్లు లేరు?, అంటి బయోటిక్ మందులు సిఫరసు లేకుండా అమ్ముతున్నారు?, మెడికల్ ల్లో ఫర్మాసిస్ట్ లు లేకుండానే మందులు ఎలా అమ్ముతున్నారు.?, వీటికి కొన్ని సమాధానాలు చెప్పారు. మిగతావి దాటవేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




ఫార్మాసిస్ట్ లేకుండానే మెడికల్ షాపుల నిర్వాహణ తన దృష్టికి వచ్చిందని చెప్పారు.

# ప్రముఖ న్యాయవాది రహీం ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్.షానూర్ బాబా

**:వనగిరి టౌన్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్, ఎంఎ రహీం తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం ప్రముఖ న్యాయవాది, అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం ఎ రహీం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్



అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడి కి వ్యతిరేకంగా నిరసన..




అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వతులతో ర్యాలీ..

**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రం లో పహాల్గంలో ఉగ్రవాదుల దాడి కి వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ నిరసన తెలియజేసారు. ప్రాణాలు కోల్పోయిన అమాయకుల ఆత్మకు శాంతి కలగాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేఘవత్ రెడ్యానాయక్ అధ్యర్యంలో భగత్ సింగ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వతుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పాకిస్థాన్ దేశం ఉగ్రవాదుల ను పెంచి పోషించితున్నాదని అమాయక ప్రజల ను అతి దారుణంగా కాల్చి చంపడానికి పాకిస్తాన్ నె కారణం అన్నారు. ఇలాంటి పరిస్థితి లో మతాలకు అతీతంగా దేశ ప్రజలు సంగటీతంగా ఉండి సమాఖ్య తాను చాటి ప్రభుత్వం నికి మద్దతుగా ఉండవలిసిన బాధ్యత అందరిది అన్నారు. .నాడు దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించినది గాంధీ కుటుంబం అని. ఉగ్రవాదం అణిచివేతకు భారత ప్రభుత్వం కి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు ప్రకటించిదని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,సీనియర్ నాయకులు అక్బర్ అలీ , ఉప్పల నాగరాజు, చిలువేరు శంకర్, మేకల నరసింహ,ఉప్పల నాగరాజు, గుజ్జ సాయి, జక్కలి విక్రమ్, మెరుగు గిరి,రాచకొండ లింగస్వామి,రమేష్ బద్దుల యాదగిరి, రత్తిపల్లి యాదయ్య, రామచంద్రనాయక్, అడ్డు,ముస్తఫా, నైమ్ షరీఫ్,అంతటి స్వామి, శివకుమార్, చిలివేరు జున్ను, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో ముష్కరుల దాడిని ఒక సామాజిక వర్గానికి మతానికి ఆపాదించటం సరికాదు

- అమాయక ముస్లిం మైనారిటీలను టార్గెట్ చేయడం దాడులకు పాల్పడటం సరికాదు
- సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** పహల్గాం లో ముష్కరుల దాడిని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నా కొందరు ఇస్లాంను ముస్లిం లను టార్గెట్ చేయడం దారుణమని సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ అన్నారు. ఇలాంటి వైఖరి తీవ్రవాద ఉగ్రవాద మతోన్మాద లక్షణాల తో సమానం. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో కొన్ని బీజేపీ పాలిత ప్రాంతాల్లో పేర్లు మతం అడిగి ముస్లిం మైనార్టీలు ఐతే హింసించడం ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోమనడం చాలా ఘోరం అని వారి పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రధాన మంత్రి మోడీ పరిస్థితులు చేయి దాటక ముందే కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ మరియు విశ్వాస్ అనే నినాదాన్ని చేతల్లో అమలు చేసి చూపాలని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు. జైపూర్ నుండి ముంబై వెళుతున్న ట్రైన్ లో జూలై 31 2023 ఉదయం తెల్లవారుఝామున 5 గంటలకు ఆర్ పి ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ తీకారాం మీనా మతం అడుగుతూ ముస్లిం లు అని గడ్డం టోపీ ఉన్న నలుగురు అమాయకులను నిర్ధక్షణ్యం గా తుపాకీ తో కాల్చి చంపిన ఘటన ను గుర్తు చేశారు.జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గాం లోని బైసరన్ వ్యాలీ లో ఏప్రిల్ 22 న తీవ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, 20 మంది తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రా తెలంగాణ లోనే కాక యావత్ భారతదేశం లో శాంతియుత నిరసనలు తెలపడం టెర్రరిజం ముర్దాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ హిందూస్తాన్ జిందాబాద్ అనే నినాదాలు ఇవ్వటం జరిగింది. దోషులను కఠినంగా శిక్షించాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తూ బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రతి ఒక్కరు కుల మత రాజకీయాలకు అతీతంగా డిమాండ్ చేస్తూ నిరసనలు చేయడం జరిగింది అని సాదిక్ షేక్ పేర్కొన్నారు. పహల్గాం లో టూరిస్ట్ గైడ్ లు గుర్రాలు నడిపించే వారు లోకల్ కాశ్మీరీ ముస్లిం లు ముష్కరులు చేస్తున్న దాడి నుండి ఎందరో పర్యాటకులను కాపాడి సహకరించిన విషయం మరిచిపోవద్దని వారు కూడా ముస్లిం లేనని గుర్తు చేశారు.ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న దాడి లో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టుకోవడం లో కానీ తీవ్రవాద సంస్థను నేటి వరకు కేంద్ర హోం శాఖ గుర్తించకపోవడం బాధాకరం అన్నారు.పహల్గాం ఘటన నేపథ్యం లో పాకిస్తాన్ తో ఎటువంటి సంబంధాలు కొనసాగించరాదని భారత విదేశాంగ శాఖ తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తూ ఇవి కేవలం రాజకీయ మీడియా వ్యాఖ్యలుగా కాకుండా పూర్తి స్థాయి లో తీవ్రవాదం ను తీవ్రవాదులను భారతదేశం వైపు కన్నెత్తి చూసే



సాహసం కూడా చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సాదిక్ షేక్ డిమాండ్ చేశారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత ఆర్టికల్ 370 తొలగించడం ద్వారా ఎన్నో అద్భుతాలు జరుగుతాయి అని వాగ్దానాలు చేసిన మోడీ బీజేపీ ప్రభుత్వం కనీసం సరైన నిఘా ఏర్పాటు చేసిన పహల్గాం లో అమాయకుల ప్రాణాలు పోయేవి కాదని ఈ ఘటన వెనుక కేంద్ర నిఘా వ్యవస్థల వైఫల్యం ఉందని న్యాయవాది సాదిక్ షేక్ పేర్కొన్నారు. బిజేపి అధికారం లో వచ్చిన తరువాత ఎన్నో ఘటనలు జరిగాయని అందులో ఉరి మరియు పఠాన్ కోట్ ఘటనలను గుర్తు చేశారు.తీవ్రవాదానికి మరియు ఉగ్రవాదానికి ప్రత్యేక కులం మతం అంటూ ఉండవని ముఖ్యంగా పాకిస్తాన్ తీవ్రవాదులు ఎప్పుడూ భారతదేశం లో ఉన్న హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతూ ఉంటారు అందులో భాగంగానే పహల్గాం లో చేసిన దాడి విషయం లో మతం అడిగి కాల్చడం జరిగింది అనేది ప్రతి ఒక్కరు గ్రహించాలని సాదిక్ షేక్ కోరారు. బిజేపి పాలిస్తున్న కొన్ని ప్రాంతాల్లో నిరుపేద అమాయక ముస్లిం మైనారిటీలను పేర్లు అడుగుతూ వారు ముస్లిం లు అయితే ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోవాలని బెదిరించడం దాడులు చేయడం పై కూడా కేంద్ర హోం శాఖ ప్రత్యేక నిఘా పెట్టాలని మోడీ అమిత్ షా గారు ఇటువంటి మతోన్మాద ప్రవృత్తి కలిగిన వారిని కఠినంగా శిక్షించాలని సాదిక్ షేక్ కోరారు.సామాజిక మాధ్యమాల్లో యువతి యువకులు చాలా బాధ్యత గా మసులుకోవాలనీ ఇది అంతర్జాతీయ విషయం మన దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి ఎవ్వరు కూడా తొందరపడి ఎటువంటి వీడియోలు ఫోటోలు వ్యాఖ్యలు వైరల్ చేయరాదని కోరారు. ఒకటికి పది సార్లు సరిచూసుకుని ఫేక్ కాకుండా హింసను ప్రేరేపించే లా కాకుండా చూసుకోవాలని సమాజం లో బాధ్యతకలిగిన పౌరులు గా నడవాలని లౌకికవాదం భిన్నత్వం ఏకత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొందరు బీజేపీ నాయకులు కాషాయ సంఘాల వారు ఒక సామాజిక వర్గానికి చెందిన వారిని టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేయడం హింసను ప్రేరేపించడం కూడా ఉన్మాద మతోన్మాద చర్యే అని దీని ద్వారా పాకిస్తానీ ఉగ్రవాదుల కుట్ర ఫలించినట్టే అవుతుంది అనేది గ్రహించాలని ఇటువంటి క్రూరమైన అమానవీయ వైఖరిని ఎవరు అవలంబించరాదని ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని చేతులు జోడించి అడ్వకేట్ సాదిక్ షేక్ వేడుకున్నారు.

# అండాలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

- అంతటి పారిజాత నరసింహ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి అండాలు గుండెపోటుతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎమ్మెల్యే వేముల వీరేశం సూచన మేరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీమల వీరేశం యాదవ్, టేకుల అంజిరెడ్డి, నాతి స్వామి, ఏనుగు సుధాకర్ రెడ్డి, అంతటి రాజు, కాటం సత్తయ్య, అంశాల శ్రవణ్, చెరుకు నాగరాజు, గోలి గణేష్,నరేష్, శివ ప్రసాద్, సుధీర్, సురేష్, పబ్బుగిరి ప్రసాద్, ఆరూరి శివకుమార్, దేశ బోయిన మల్లేష్ యాదవ్, చీమల సత్తి యాదవ్, తాటికొండ శివ తదితరులు పాల్గొన్నారు



# శివాలయంలో సహస్ర ఘటాభిషేకం

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు పూజారి నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ కీర్తిశేషులు పాలకుర్తి వెంకటేశ్వరరావు దంపతులు, కీర్తిశేషులు రాజేశ్వరరావు దంపతులు, అదే విధంగా శ్రీధర్ రావు, అచ్యుతరావు దంపతుల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సహస్ర ఘటాభిషేకంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.

# భగ్గు మంటున్న భానుడు

- నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** గత నాలుగు ఐదు రోజుల నుండి భానుడు చంద్ర ప్రచండ్రుడై భగభగలాడుతుండడంతో జనం ఎండ వేడిమి తట్టుకోలేక విలవిలలాడుతున్నారు. దీంతో జనం ఇండ్ల నుండి బయటకు వచ్చేందుకు జంకుతుండడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారి తో పాటు వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు జనం లేక నిర్మానుష్యంగా కనిపించాయి. ఎండలు ఇదేవిధంగా ఉంటే తట్టుకోవడం చాలా కష్టమని ఎండవేడికి వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు తెలియజేస్తున్నారు. గత వారం రోజులుగా ఎండలు దంచి కొడుతుండడంతో జనం ఎండ వేడిని తట్టుకునేందుకు ఫ్యాన్లు, కూలర్లు కొనుగోలు చేస్తున్నారు. జనం తప్పనిసరి అయితే ఇండ్ల నుండి బయటికి రావాలని బయటకి వచ్చినప్పుడు ఎండ నుండి రక్షణ కల్పించేందుకు గొడుగులను, తెల్లటి వస్త్రాలను, టోపీలను నెత్తిపై ధరించాలని వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు.



# ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో కంటి వెలుగు ప్రోగ్రాం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామం నందు నల్లగొండ ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో 1,2,4 సెంటర్లో 0 -6 సంవత్సరాల పిల్లలకు కంటి వెలుగు ప్రోగ్రాం ద్వారా పరీక్షలు చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాంకు సిడిపిఓ లావణ్య కుమారి, వైద్యాధికారి శ్రీనివాస్, గాయత్రి రజిత ,కవిత, ఏఎన్ఎం పీఎంవో అనిల్ బాబు ఆశా వర్కర్లు అలివేలు, మంగమ్మ, సుజాత ,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ పేటలో 28న భూభారతి చట్టం

- పై అవగాహన సదస్సు...!
- అవగాహన సదస్సు విజయవంతం చేయండి...!
- నవాబుపేట తహసిల్దార్ జయరాం....!

**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంపై ఈనెల 28వ తేదీన నవాబుపేట మండలంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలులో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నవాబుపేట తహసిల్దార్ జయరాం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే కాలే యాదయ్య,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు చెప్పారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించడంతోపాటు కొత్త చట్టంలోని ప్రయోజనాలను వివరించి,సందేహాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు.సోమవారం మధ్యాహ్నం 1గంటకు సదస్సు ప్రారంభమవుతుందని మండల ప్రజలు,రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు




# శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సమావేశం..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని శివన్నగూడెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ నిర్మాణం, నిధుల సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. శివన్నగూడెం గ్రామంలో అపురూపంగా నిర్మాణం అవుతున్న ఈ ఆలయానికి వందల ఏండ్ల చరిత్ర కలిగినది. చుట్టు పక్క గ్రామాలకు సైతం ఈ ఆలయం ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయంగా కోరిన కోరికలు, జీవితంలో అభయం ఇచ్చే కోట్ల గూడెం ఆంజనేయ స్వామి ఆలయం చాలా ఏండ్ల నుండి నిర్మాణానికి నోచుకోలేదు. కొంతమంది శివన్నగూడ గ్రామానికి చెందిన పెద్దల నిర్ణయం మేరకు మరియు దేవాదాయ శాఖ వారి సహకారంతో నేడు ఆలయం రూపుదిద్దుకుంది. శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కి అతి చేరువలో ఉన్న ఈ ఆలయం, భవిష్యత్తులో టూరిస్టులకు అభయంగా నిలువనుంది. ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి 50 లక్షల వరకు నిర్మాణం జరిగింది. పూర్తి నిర్మాణానికి కావాల్సిన నిధుల కోసం సేకరించే కార్యాచరణని ఆలయ ప్రాంగణంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మిడిమాలపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారేపెల్లి గిరిధారచార్యులు, కో కన్వీనర్స్ దాసరి గోపాల్, మాకం చెన్న కేశవులు, మంచికంటి రాజు కమిటీ సభ్యులు మిడిమాలపు యాదగిరి రెడ్డి, మాకం గంగాధర్ నేత, మరియు గ్రామ పెద్దలు వంగాల రవీందర్ రెడ్డి, సంకబుడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఈ విషయమై చర్చించారు. రేపు వరంగల్‌లో జరుగబోయే ఈ సభకు గుమ్మడిదల మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని అన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఈ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగించి భవిష్యత్ కార్యాచరణను వెల్లడించనున్నారని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఏఐవిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ యత్తపు మధుసూదన్ రావు



**చండూరు క్రైమ్ మిర్రర్:** వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఏఐవిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ యత్తపు మధుసూదన్ రావు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. చండూరు మండలంలోని గ్రామ శాఖ నాయకులతో ఆయన సమీక్షించి మహాసభకు తరలి వెళ్లేందుకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. జెండా ఆవిష్కరణలు చేయాలన్నారు. ఊరూర,వాడవాడల నుంచి మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సిద్ధం అయ్యారు అన్నారు. కెసిఆర్ కాలంలోనే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలంగాణ అభివృద్ధి చెందిందని ప్రజలు మళ్లీ కెసిఆరే రావాలని కోరుతున్నారు అన్నారు. మహాసభకు తరలివచ్చే ప్రజలు, పార్టీ అభిమానుల కోసం అన్ని ఏర్పాట్లు జరిగాయన్నారు.

# మౌలాలి లో రోడ్డు నిర్మాణ పనుల వలన ట్రాఫిక్ మళ్లింపు :ట్రాఫిక్ సిఐ బి నరసింహ



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మౌలాలి కమాన్ సమీపంలో గోపాల్ నగర్ నుండి లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ వరకు సిసి రోడ్డు వేస్తున్నందున ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుందని మల్కాజ్గిరి ట్రాఫిక్ బి నరసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ గోపాల్ నగర్ నుండి లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ వరకు వర్షాకాలంలో నీరు నిలిచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 27 నుంచి మే 26 వరకు ఈ జెడ్ ఆర్టీఐ సిగ్నల్ నుండి రమాదేవి వరకు వయా మౌలాలి కమాన్ రోడ్డుని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు కలిగే ఈ అసౌకర్యాన్ని నివారించేందుకు అలాగే వారి సౌకర్యార్థము రోడ్ డైవర్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తార్నాక నుండి ఈసీఎల్ వెళ్లేవారు జెడ్ ఆర్టిఐ సిగ్నల్ వద్ద కుడి వైపు తిరిగి హెచ్ బి కాలనీ ఎన్టీఆర్ స్టాచు ద్వారా రమాదేవి హాస్పిటల్ నుండి వెళ్లాల్సి ఉంటుందని అలాగే ఈసీఎల్ నుండి తార్నాక వెళ్లేవారు రమాదేవి సిగ్నల్ నుంచి ఎడమవైపు తిరిగి ఎన్టీఆర్ విగ్రహం నుంచి హెచ్ బి కాలనీ గుండా మళ్లీ జెడ్ ఆర్టిఐ సిగ్నల్ వరకు రూట్ డైవర్షన్ ఉంటుందన్నారు. మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజలు గమనించి ట్రాఫిక్ పోలీసులకు అలాగే ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు.

# ఘనంగా అన్వర్ అలీ జాహేద వివాహ వార్షికోత్సవ వేడుకలు...

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్



**హైదరాబాద్, ఏప్రిల్ 26(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్,అత్తాపూర్ నగరానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మహ్మద్ అన్వర్ అలీ మహ్మద్ జాహేద వివాహ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.నూతన వధూవరుల లాగా పూలదండలు మార్చుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కేకు కట్ చేయడం జరిగింది.ఈ వివాహ వార్షికోత్సవ వేడుకలకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న మహ్మద్ అన్వర్ అలీ జాహేద దంపతులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యూసుఫ్, మహ్మద్ జానీ, మహ్మద్ అంజత్, అజ్జు,అహ్మద్,అక్రం,అలాస్, అఫ్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం

- భూభారతి చట్టం రైతులకు చుట్టం -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య
- భూభారతి చట్టం రైతులకీ చుట్టమని, రైతుల సమస్యలు పేదల పాలిట గొప్ప వరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అన్నారు.





**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి గ్యారీ, ఆర్డిఓ కృష్ణ రెడ్డి ,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతులకు హక్కు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని పేర్కొన్నారు ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు కోర్ట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదాని అన్నారు. ధరణి అన్నదమ్ములు కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందన్నారు. భూ భారతి చట్టం రైతుల చట్టం భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సిసిఎల్ఏ అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చుమని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్, కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చాన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నీలిమ ఎంపీడీవో దేవేంద్రరావు జిల్లా నాయకులు డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ధ్యాపా కృష్ణారెడ్డి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ లింగాల బిక్షం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామ నాయకులు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

- ఉగ్రమూకల దుశ్చర్యను తీవ్రంగా ఖండించి
- మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ




**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (క్రైమ్ మిర్రర్) :** జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని, ఉగ్రదాడి అమానుషం అని, జరిగిన సంఘటన చాలా బాధ కలిగించినది అని, ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ, ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు, మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నాను, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలనీ తెలియచేసారు.

సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని తెలియచేసారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గాంధీ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని పి ఏ సి చైర్మన్ గాంధీ కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల తగ్గింపు కోసం సమిష్టిగా పోరాడుదాం

- పన్ను తగ్గింపు కోసం తీర్మానం చేయని గత పాలకవర్గం
- ప్రజల బాధలు తమవిగా భావించే నాయకులు కావాలి : వంటేరు నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలంటూ ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అలాగే అన్ని శాఖల అధికారులకు, మంత్రులకు, ఇతర నాయకులకు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల నాయకులకు సమస్యను వివరించిన పన్ను తగ్గింపుకు సంబంధించిన సానుకూల ఫలితం మాత్రం రాలేదని తెలిపిన ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వంటేరు నరసింహారెడ్డి. మీర్పేట్ కార్పొరేషన్ కు సంబంధించిన గత పాలకవర్గం పన్ను తగ్గింపున కోసం ఏనాడు పోరాటం చేయలేదని కనీసం ఒక తీర్మానం కూడా చేయలేకపోయిందని ఈ సమస్యకు పరిష్కారం లభించాలంటే రాజకీయాలకు అతీతంగా మనమంతా ఐక్య గళం వినిపించాలని ఇంటి పన్నుల విషయంపై స్థానికులు పన్ను కట్టాల వద్ద అని అడుగుతున్నారని, భారీగా పెంచిన పన్ను విషయంపై హైకోర్టులో దాఖలు చేయడం జరిగిందని ఈ సోమవారం నాడు హియరింగ్ కు వస్తుందని, సానుకూల నిర్ణయం రావాలని కోరుకుందాం అని, ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూ అక్రమాలపై, అక్రమ భూగర్భ జలాల పైన మరియు ఇతర సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తున్నామని, మన సమస్యల అన్నిటికి పరిష్కారం కావాలంటే ప్రభుత్వం అధికారులు సహకరించాలని అలాగే స్థానిక నాయకులు ప్రజల తరపున నిలబడి పోరాడాలని వంటేరు నరసింహారెడ్డి తెలిపారు.

# నేడు వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి

- కార్యకర్తలకు పిలుపునిచ్చిన కుకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా



**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వం లో ఉవ్వెత్తున తరలి వెళదాం అని బిఆర్ ఏస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రండి%ా%తెలంగాణ రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ “రజతోత్సవ సభ “ కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు.

## ఖమ్మం మార్కెట్ చైర్మన్ కు బడే సాహెబ్ పరామర్శ



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు తండ్రి అకాల మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ నేత బడే సాహెబ్ చైర్మన్ తండ్రి భౌతిక కాయానికి పుష్పాలతో ఘనంగా నివాళు లర్పించారు. మార్కెట్ చైర్మన్ హనుమంతరావు ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పహల్గాం లో దాడికి నిరసనగా వికాస వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): పహల్గాం ఉగ్రవాదులదాడికి నిరసనగా వికాస వేదిక సాహితీ సంస్థలో ఖమ్మంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు మయూరి సెంటర్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు కవులూ రచయితలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచశాంతి వర్ధిల్లాలి. ఉగ్రవాద దాడులను నిరసించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ అని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన లో వికాస వేదిక సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆంగోత్ జయ వాసు వేదిక ఉపాధ్యక్షులు మలిశెట్టి కృష్ణమూర్తి భారతి శ్రీనివాస్ గాజుల వసంత రెంటాల చిన్న హుస్సేన్ గరిడేపల్లి శోభనాద్రి మందుల వీరభద్రం పంజాల ఐలయ్య తులసీదాస్ వికాస వేదిక గౌరవాధ్యక్షులు బుక్క సత్యనారాయణ తదితర కవులు రచయితలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ



గండిపేట్(క్రైం మిర్రర్): బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాల రజతోత్సవాల సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ప్రేమావతిపేట్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ కురుమ హాజరై ఆయన చేతుల మీదుగా జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, కొంపల్లి జగదీష్ నేత, గోల్కొండ రాజు, ఎడ్లకాడి చంద్రశేఖర్, ప్రేమావతిపేట్ గ్రామ అధ్యక్షులు బర్ల సుమన్, కవ్వగూడెం జనార్ధన్, గౌతమ్, గోల్కొండ శ్రీహరి, ఎడ్లకాడి అనిల్‌కుమార్, నరేష్, కోడూరి రాజు, రాము, కృష్ణకాంత్, మైనార్టీ నాయకులు ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం రానుంది

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ



గండిపేట్(క్రైం మిర్రర్): భారత రాష్ట్ర సమితి పూర్వ వైభవం తిరిగి రానుందని మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఓల్డ్ కర్నూల్ రోడ్, శ్రీ రామ్ నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం డివిజన్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ నేత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకం అని తెలిపారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచే విధంగా పనిచేస్తాం, ప్రజల అభివృద్ధే మా లక్ష్యం అని తెలిపారు. అలాగే పార్టీ కార్యకర్తల ఐక్యత, నిబద్ధతపై ప్రశంసలు కురిపించారు. రజతోత్సవ సభను జయప్రదం చేయాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్. వెంకటేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యకర్తల్లో జోష్, ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ , సోమ శ్రీనివాస్ గుప్తా , అక్కెం రఘు యాదవ్, సూర్యం, రాజు, అనిల్, అరుణ, భూదేవి, దుర్గేష్, భాస్కర్ నేత, సలీం, వెంకట్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం టిఎన్జీవోస్ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీని సందర్శించిన టిజిజెఏసి రాష్ట్ర నాయకులు



ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): టిజిజెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ టిజిజెఏసి సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఏదులాపురం హౌసింగ్ సొసైటీని సందర్శించి సొసైటీలో ఉన్న చర్చ్ రాములు వారి గుడి మరియు మసీదును సందర్శించారు. అనంతరం ఏలూరు శ్రీనివాసరావు హౌసింగ్ సొసైటీలో భవిష్యత్ లో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులపై సమీక్షించి అదేవిధంగా ప్రస్తుతం అక్కడ ఉన్న లోటుపాట్లను గుర్తించారు. గుర్తించిన సమస్యలను మారం జగదీశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా టీజీఈ జేఏసీ తరుపున ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. హౌసింగ్ సొసైటీ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను రూపొందించి వాటిని దశలవారీగా కార్యాచరణలోకి తీసుకువచ్చి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారిరువురు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు కొణిదెన శ్రీనివాసరావు అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ రాష్ట్ర భాద్యులు జైపాల్ వైస్ ప్రెసిడెంట్ కరణ్ సింగ్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ ఏలూరి కోణార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ హెచ్ డబ్ల్యు ఓ ఫోరమ్ అధ్యక్షులు రుక్మారావు మధిర తాలూకా యూనిట్ అధ్యక్షులు గుర్రం శ్రీను మరియు కాలనీ వాసులు గంగవరపు బాలకృష్ణ కోలా రాంబాబు ఆంజనేయులు మురళీ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్రిఫేస్ కరెంట్ ఏర్పాటు



చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా త్రీఫేస్ కరెంటు లేక ఇబ్బంది పడుతున్న పద్మశాలి మగ్గం నేస్తున్న వారికి మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లో వోల్టేజ్ ప్రాబ్లం లేకుండా వారికి మగ్గం నేర్చుకోవడానికి ఇబ్బంది లేకుండా త్రీఫేస్ కరెంటు ని అందజేశారు. కృతజ్ఞతగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేష్, కల్మికొండ జనార్దన్, కల్లెట్ల మారయ్య, రామ్మూర్తి, బూతరాజు వేణు, బెల్లంకొండ శేఖర్ గండూరి జనార్దన్, భూతరాజు దశరథ, ఇరిగి వెంకటేశం, గంజి వెంకటేశం, మహిళా అధ్యక్షురాళ్ళు గండు రమాదేవి, పల్లవి, కాలనీలోని మగ్గం యజమానులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రజల సమస్యలపై పోరాడింది

నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్



గండిపేట్(క్రైం మిర్రర్): బీఆర్ఎస్ ఆవిర్భవించిన నాటి నుంచి ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పోరాడిందని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లో ఈ నెల 27వ తేదీన రజతోత్సవ సభను పెద్ద ఎత్తున్న నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ప్రజలను సమీకరిస్తు సభను తీసుకువెళ్తున్నామన్నారు. భారీ ర్యాలీగా సభకు తరలివెళ్లి విజయవంతం చేసేందుకు అందరం కలిసి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.